ప్రజల మాట ప్రగతి బాట

# నిజామాబాద్ రూరల్

నియోజకవర్గం

# ఇతర రాష్ట్రాల్లో చెల్లని హామీలు ఇక్కడ చెల్లుతాయా..?



- 24 గంటల బీఆర్ఎస్ కావాల్నా.. 3 గంటల కాంగ్రెస్ కావాల్నా..
- మంచిప్ప రిజర్వాయర్ పనులను అడ్డుకున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులు
- బీఆర్ఎస్ రూరల్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్

డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్



గొల్లమాట్ తండాలోని టీ స్టాల్ లో చాయ్ తాగుతున్న బాజిరెడ్డి, వీజీ గౌడ్

డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ ఇందల్వాయి, నవంబర్ 25 : కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఇతర రాష్ట్రాల్లో చెల్లని హామీలను తెలంగాణలో ఇస్తున్నారని, అక్కడ చెల్లనివి.. ఇక్కడ చెల్లుతాయా అని బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ ప్రశ్నించారు. 24 గంటల కరెంట్ ఇస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వం కావాల్నా.. లేక 3 గంటలు కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాల్నా ప్రజలు ఆలోచించాలని కోరారు. డిచ్‌పల్లి మండలంలోని నక్కలగుట్ట తండా, గొల్లమాట్ తండా, నడిమితండా, ఖిల్లా డిచ్‌పల్లిలో, జక్రాన్‌పల్లి మండలంలోని పుప్పాలపల్లి, మాదాపూర్, గన్యా తండా, సికింద్రాపూర్, బాబానగర్, కేశ్‌పల్లిలో, ఇందల్వాయి మండలకేంద్రంతోపాటు గంగారాం తండాలో ఆయన శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. రేవంత్‌రెడ్డి ఆర్టీసీపై మాట్లాడారని.. ఆర్టీసీలో జీతం, టీఏలు, డీఏలు తీసుకోకుండా చైర్మన్‌గా పనిచేశానని, ఈ విషయం బస్సు కండక్టర్లు, డ్రైవర్లను అడిగితే చెబుతారని అన్నారు. గ్యారంటీ హామీలతో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ఆరునెలల్లోనే పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. అక్కడి నాయకులు తెలంగాణలోకి వచ్చి గ్యారంటీ హామీలతో మోసం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని, ప్రజలు వారి మాటలు నమ్మొద్దని సూచించారు. మంచిప్ప రిజర్వాయర్‌ను రూరల్ నియోజకవర్గానికి వరప్రదాయినిగా చేద్దామనుకుని పనులను ప్రారంభిస్తే.. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ప్రజలను అయోమయానికి గురిచేసి పనులు జరుగకుండా అడ్డుకున్నారని తెలిపారు. గత పాలకులు గ్రామాలు, అన్ని వర్గాల ప్రజలను విస్మరించి పాలన చేశారని, తెలంగాణ వచ్చిన తర్వాత ఏ గ్రామం చూసినా కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. దళితబంధు పథకం నిరంతరం కొనసాగే ప్రక్రియ అని స్పష్టం చేశారు. నేటి నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు జమ అవుతుందని చెప్పారు. రేవంత్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేసి రుణమాఫీ, రైతు బంధును నిలుపుదల చేయించాలని చూసినా వీలుకాలేదన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి, రైతు ఖాతాల్లో డబ్బు జమచేస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేనన్నారు. బీడీ కార్మికులకు కటాఫ్ తేదీని ఎత్తివేస్తామని, అధికారంలోకి వచ్చిన వెంటనే బీడీలు చేసే వారందరికీ పెన్షన్ అందజేస్తామన్నారు. రూరల్ నియోజకవర్గంలోని గ్రామాలు, తండాల్లో మిగిలిన కొద్దిపాటి పనులను అధికారంలోకి రాగానే పూర్తిచేస్తామని హామీఇచ్చారు.

గొల్లమాట్ తండాకు వచ్చిన బాజిరెడ్డి గిరిజనులతో కలిసి హోటల్‌లో చాయ్ తాగారు. ఆయా గ్రామాల్లో బాజిరెడ్డి గోవర్ధన్‌కు మహిళలు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు.

డిచ్‌పల్లిలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో బీఆర్ఎస్ రూరల్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ వీజీ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఇందిరాలక్ష్మీనర్సయ్య, సర్పంచులు గడ్డం రాధాకిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, ఉపసర్పంచ్ రవీందర్, ఖిల్లా రామాలయ చైర్మన్ మహేందర్‌రెడ్డి, శక్కరికొండ కృష్ణ, నల్లవెల్లి సాయిలు, పద్మారావు, గజవాడ రాములు, ప్రతాప్‌రెడ్డి, లొక్కిడి గిరి, సర్దార్, విఠల్ రాథోడ్, అంబర్‌సింగ్, ఫైజల్ పాషా, కో-ఆప్షన్ సభ్యులు నయీం, పవన్, సాయిలు, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఎంపీపీ కుంచాల విమలాజు, జడ్పీటీసీ తనూజా శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ముస్కు తిరుపతిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నట్ట భోజన్న, మండల కో-ఆప్షన్ సభ్యుడు బుల్లెట్ అక్బర్‌ఖాన్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ ఢీకొండ శ్రీనివాస్, సర్పంచులు దావుల పోసాని సంతోష్, నూర్‌సింగ్ రాథోడ్, తలారి గంగామణీ గంగాధర్, కందుల చిన్నలింగన్న, మైదం మహేశ్వర్, ఒల్లపు నిహారికా ఈశ్వర్, ఎంపీటీసీలు అంకం లక్ష్మీప్రకాశ్, మున్నూరు గంగాధర్, మాజీ ఎంపీపీ మైదం రాజన్న, చిత్తం మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ రమేశ్ నాయక్, జడ్పీటీసీ గడ్డం సుమనారవిరెడ్డి, వైస్ ఎంపీపీ భూసాని అంజయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు లోలం సత్యనారాయణ, బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పులి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు శెట్టి బీరీశ్, ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, సొసైటీ చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఆరెట్టి రఘు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి చేరికలు



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

ఇందల్వాయి, నవంబర్ 25 : మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్లు ఆసది విజయ్, రత్నగిరి మహేశ్‌గౌడ్‌తోపాటు 10 మంది యువకులు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. బాజిరెడ్డి గోవర్ధన్ వారికి గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి పులి శ్రీనివాస్, సర్పంచ్ నరేశ్, ఎంపీటీసీ బాబూరావు, నాయకులు నగేశ్, గడ్కోల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ టూరిస్టులైన కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దు

- ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్

ధర్పల్లి, నవంబర్ 25 : రాజకీయ టూరిస్టులైన కాంగ్రెస్, బీజేపీలను నమ్మొద్దని, లేకపోతే మోసపోతామని ధర్పల్లి జడ్పీటీసీ సభ్యుడు బాజిరెడ్డి జగన్ అన్నారు. మండలకేంద్రంలో శనివారం ప్రచారం చేసిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. నిరంతరం అభివృద్ధి చేయాలన్న తపనతో బాజిరెడ్డి గోవర్ధన్ ప్రజల మధ్య ఉంటారని అన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని పదేండ్లలో ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ధర్పల్లిని రూ. 100 కోట్లతో అభివృద్ధి చేశారని తెలిపారు. రూ. 33 కోట్లతో వంద పడకల దవాఖాన, ధర్పల్లి పెద్దచెరువులో ట్యాంక్‌బండ్, రూ. 6.5 కోట్లతో సెంట్రల్ లైటింగ్, పవర్‌బోర్డు పనులు కొనసాగుతున్నాయన్నారు. గల్లీ గల్లీకి సీసీ రోడ్లు, ధర్పల్లి-ఇందల్వాయికి బీటీ రోడ్డు రెన్యూవల్‌తోపాటు ఎన్నో పనులు చేపట్టామని వివరించారు. కారుగుర్తుకు ఓటు వేసి, బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికుల మద్దతు బీఆర్ఎస్‌కే..

ఇందల్వాయి, నవంబర్ 25 : మండల బీడీ కార్మికుల పూర్తి మద్దతు బీఆర్ఎస్ పార్టీకేనని బీడీ కార్మికుల సంఘం మండల సభ్యులు తెలిపారు. మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద శనివారం వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా బీడీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆర్థిక సహాయాన్ని ప్రతి కార్మికుడు గమనించాలని, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దామని కోరారు. సమావేశంలో నాయకులు లావణ్యా దాస్, బీరీశ్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసిన వారినే ఆదరించాలి

బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా విస్తృత ప్రచారం



హొన్నాజీపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ నల్ల సారిక, బీఆర్ఎస్ నాయకులు



సిరికొండలో ప్రచారం నిర్వహిస్తున్న భారత జాగృతి నాయకులు



తిర్మన్‌పల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖానాపూర్‌లో..

ధర్పల్లి/ సిరికొండ/ నిజామాబాద్ రూరల్/ ఇందల్వాయి, నవంబర్ 25 : బీఆర్ఎస్ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్‌కు మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణులు ముమ్మర ప్రచారం చేస్తున్నారు. బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారని, అభివృద్ధి చేసిన వారిని ఆదరించాలని కోరారు. ధర్పల్లి మండలంలోని హొన్నాజీపేటలో ఎంపీపీ నల్ల సారికా హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలతోపాటు మ్యానిఫెస్టోను తెలిపే కరపత్రాలను పంచుతూ ప్రచారం చేశారు. కారు గుర్తుకే ఓటు వేసి, బాజిరెడ్డి గోవర్ధన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు నల్ల హన్మంత్‌రెడ్డి, ఎంపీటీసీ లక్ష్మి, గ్రామశాఖ అధ్యక్షుడు దొంతుల నారాయణ, సొసైటీ చైర్మన్ రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

సిరికొండ మండల కేంద్రంతోపాటు రావుట్ల, న్యావనంది, పెద్దవాల్గోట్, చిన్నవాల్గోట్, చీమన్‌పల్లి, పందిమడుగు, తూంపల్లి, కొండాపూర్, గడ్కోల్, రామడుగు, హుస్సేన్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేశారు. సిరికొండ మండల కేంద్రంలో భారత జాగృతి రూరల్ కన్వీనర్ మల్లెల సాయిచరణ్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగింది.

నగర శివారులోని ఖానాపూర్‌లో కార్పొరేటర్ కోర్వ లలితా గంగాధర్ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు సాలూగారి మోహన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండలంలోని తిర్మన్‌పల్లి, వెంగల్‌పాడ్ తండా, కేకే తండా, జీకే తండా, మెగ్యానాయక్ తండా గ్రామాల్లో ఎంపీపీ రమేశ్‌నాయక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దాసు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.